# మహిళాభ్యుదయం

సుశీల గ్రామసేవిక.

మహిళా కార్యకర్తగా, సమితి ఉద్యోగినిగా వచ్చి రామాపురంలో నివాసమున్నది.

సుశీల మూలంగా స్త్రీలలో చెప్పదగిన చైతన్యము మొలకెత్తినది. సుశీల గ్రామములోని స్త్రీలకు ఐకమత్యమును గురించి ఆరోగ్యమును గురించి, సత్ప్రవర్తన గురించి తెలియ జెప్ప సాగినది;

స్త్రీలు సుశీల వలన పశుపాలన, శిశువుల పోషణ, గ్రామీణ కుటుంబ పరిశ్రమలు తెలిసికొనుటేగాక కుట్టుపనులు అల్లికపనులు వంటివి కూడ నేర్చారు.

సుశీల మహిళామండలిని గ్రామమున ఏర్పాటు చేసినది. గ్రామీణ వృత్తిదారులకు సమితి ద్వారా ఆర్థిక వనరులు కలిగించినది. సాముదాయక కోళ్ళ ఫారములను, పాడి పరిశ్రమను గ్రామమున వృద్ధి గావించునట్లు తీవ్ర కృషి చేసినది.

స్త్రీలకు పుష్టికరమైన ఆహారము తయారు చేయు విధానములు నేర్పినది. కుటుంబ నియంత్రణ యందలి క్షేమ లాభములు వివరించినది.

రాత్రులందు మహిళా వయోజన పాఠశాలను నడుపుచున్నది. ఆమె కృషికి గ్రామవాసులు మెచ్చారు. గ్రామమునందలి స్త్రీలకు సుశీల చుట్టముగా మారినది. స్త్రీలు సుశీలను తమ ఆప్తురాలిగా భావించారు. ఆమెను గౌరవించసాగారు.

రెండు మూడు సంవత్సరములలో సుశీల గ్రామములోని స్త్రీల నిరక్షరాస్యతను నిర్మూలించినది. చాలమంది స్త్రీలు అక్షరాస్యులయ్యారు. పత్రికలు పుస్తకములు చదువుట ప్రారంభించారు. మంచి చెడును తెలుసుకొనుచున్నారు.

గ్రామములోని పురుషులు చాలమంది నిరక్షరాస్యులు. వారిలో కొందరు వ్యసన లోలురు కూడ యున్నారు. చాలామంది కార్మిక కర్షకులు ప్రతిదినము కల్లుసారా త్రాగుట అలవరచుకొన్నారు.

త్రాగుడు మూలంగా చాల కుటుంబములు ఆర్థికంగా పతనమగుట ఆ స్త్రీలు గమనించారు. ఈ విషయము అప్పుడప్పుడు మహిళా వయోజన పాఠశాలలో చర్చకు కూడవచ్చినది.

గ్రామములో పురుషులేగాక కొందరు స్త్రీలు కూడ మద్యపానం చేయువారు యున్నారు. కొందరు పిల్లలు కూడ త్రాగుచున్నారు. మద్యము అందుబాటులో నుండుట వలననే స్త్రీలు పిల్లలు మద్య

ఖైరంశెట్టి లక్ష్మినారాయణ




పానము అలవాటు చేసికొంటున్నారు.

సుశీల స్త్రీలతో యిలా అన్నది 'స్త్రీలు చెడు అలవాట్లు అలవరచుకోరాదు. పురుషులకు చెడు అలవాటులకు గురియగు అవకాశమును ఇవ్వరాదు. పిల్లలను దురభ్యాసములకు దూరంగా వుంచాలి. అప్పుడే మీ కుటుంబములు చల్లగా యుంటాయి. చక్కబడతాయి' అని ప్రబోధించినది.

ఈ సంవత్సరానికి మళ్ళీ ప్రభుత్వము ప్రతి గ్రామమున కల్లు సారా దుకాణముల నడుపుటకు వేలం పాట పెట్టినది.

రామాపురమునకు కామయ్య కల్లు సారా దుకాణమును నడపుటకు వేలం పాట పాడాడు. అందరి కంటె అధికంగా డబ్బు చెల్లించి లైసెన్సు పొందాడు.

గ్రామమున నడివీధిలో పాఠశాల ఎదురుగా రామాలయము ప్రక్కన కామయ్యకు విశాలమైన స్థలముంది అచట కల్లు, సారా దుకాణము పెట్టించుటకు కామయ్య పాక వేయించాడు. పాక ముందు "ప్రభుత్వ సారాయి అంగడి" అని బోర్డు కట్టించాడు.

రేపటి దినమే ప్రారంభోత్సవమని కామయ్య త్రాగుబోతులకు తెలియజేశాడు.

సుశీల బోర్డు చదివింది. పదిమంది స్త్రీలకు చూపినది కల్లు సారా దుకాణము ఊరిలో వుంటే కాపురములు నాశనమగునని మహిళలకు తెలిపినది. ఈ దుకాణమును గ్రామమున లేకుండ చేయవలయునని స్త్రీలంతా నిర్ణయము తీసికొన్నారు. పాతికమంది స్త్రీలు కామయ్యను చుట్టుముట్టి కల్లు సారా అంగడి పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

తన స్థలములో తాను పెట్టుకొంటాను. తనకు ప్రభుత్వ లైసెన్సు ఉందని కామయ్య మహిళలను బుకాయించాడు.

మహిళలు కామయ్యను చూచి మేము మా వూరిలో మద్యము విక్రయించుటకు సమ్మతించము. ఈ హక్కు మాకు జన్మహక్కు. నీవు రేపు ప్రారంభోత్సవము చేస్తే మేము నీ పాక పెరికి నిప్పు పెడతామన్నారు.

కామయ్యకిది సమస్యగా మారినది. రేపటి తన ప్రారంభోత్సవమునకు అంతరాయము కలుగకుండా యుండుటకు పోలీసులను పిలిపించుటకు నిర్ణయించాడు.

ఆ సాయంత్రమే తాలూకా కేంద్రానికి వెళ్ళి పోలీసులను ప్రలోభపరచాడు కామయ్య. ఉదయము పదిమంది పోలీసులు రామాపురము వచ్చుటకు ఏర్పాటు చేసికొన్నాడు కామయ్య.

ఆ రాత్రికి రాత్రి కామయ్య రామాపురము చేరాడు. పాక నిండుగా కల్లు సారాయి పీపాలు చేర్చబడినవి. పాకలో ప్రారంభోత్సవమునకు మేళ తాళములు ప్రారంభమైనవి.

బస్సు దిగి పదిమంది పోలీసులు లాఠీకర్రలు పట్టుకొని అట్టహాసంగా కల్లుపాక ముందుకు వచ్చారు. ఈ వైనము చూచిన మహిళలు ప్రతి యింటినుండి తెడ్డు కర్రలు, చీపురుకట్టలు, చాటలు ఆయుధములుగా వీధులలోనికి నడిచారు.

వందలాది వీరనారీమణులు సాయుధులై సుశీల సారధ్యముక్రింద పాకను చుట్టుముట్టుట పోలీసులు చూచారు. వారి కండ్లు బైర్లు కమ్మి గుండెలు అదరినవి.

కొందరు స్త్రీలు మూక ఉమ్మడిగా పాకలోనికి రాళ్ళు విసరి కల్లు బానలు పగుల గొట్టారు. చీపురు దెబ్బలు తప్పించుకొనుటకు పోలీసులు తల టోపీలు దించి వచ్చిన దారిన పలాయనము చిత్తగించారు.

నిముషములో కల్లుపాక నేల కొరిగినది. కల్లూ సారా నేలపాలయినది. కామయ్య కంటికి కనిపించకుండా పారిపోయాడు. మహిళల చైతన్యమునకు మానవత్వము పెల్లుబికినది. ధర్మము తల ఎత్తినది. మద్యపానము చేయమని మగవారు శపధము చేశారు. వనితలు వర్ధిల్లారు.

